భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ అజ్‌హా

• ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు • శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

జడ్చర్ల: బాదేపల్లి ఈద్గా వద్ద ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు

భూత్పూర్‌లో ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్



పాలమూరు: న్యూగంజ్ ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దేవరకద్రలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

పాలమూరు: శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యెన్నం, చల్లా, ఒబేదుల్లా కొత్వాల్

నారాయణపేటలో ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీల నాయకులు

మిడ్జిల్ : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మద్దూరులో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఊట్కూర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

గండీడ్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

ధన్వాడలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

పేటలో శుభాకాంక్షలు తెలుపుకొంటున్న అఖిలపక్ష నాయకులు

మూసాపేటలోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

పాలమూరు, జూన్ 17 : మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా మార్కెట్ యార్డు, జాలీహిల్స్, న్యూగంజ్ వద్ద, పట్టణంలోని ఆయా వార్డుల్లో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అలీఅహ్మద్, మహేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మన్నె జీపన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, ఎన్‌పీ వెంకటేశ్, సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, ఫయాజ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, పట్టణాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ తదితరులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూగంజ్, బోయపల్లి, ఏనుగొండ మౌళాలిగుట్ట, జాలీహిల్స్, మార్కెట్ యార్డు ఈద్గాల వద్ద ముస్లింలు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, జూన్ 17 : బక్రీద్ పండుగ సందర్భంగా నంచర్ల, కంచన్‌పల్లి, మొకర్లాబాద్, జూపాలపల్లి, చౌదర్‌పల్లి, వెంకట్‌రెడ్డిపల్లి, శేక్‌పల్లి, మహ్మదాబాద్ తదితర గ్రామాల ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గండీడ్‌లో..

గండీడ్, జూన్ 17 : మండలంలోని వెన్నాచేడ్, సల్కర్‌పేట్, కప్లాపూర్, పెద్దవార్వాల్, పగిడ్యాల్, గండీడ్, రుసుంపల్లి గ్రామాల్లో బక్రీద్ పండగను ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్ ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రాజాపూర్ మండలంలో..

జడ్చర్ల (రాజాపూర్), జూన్ 17 : మండల కేంద్రంతోపాటు మండలంలోని చొక్కంపేట, తిర్మలాపూర్, ఖానాపూర్, చెన్నవెల్లి, కుచ్చర్‌కల్, రంగారెడ్డిగూడ, ఈద్గాన్‌పల్లిలో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, జూన్ 17 : బక్రీద్ వేడుకలను జడ్చర్ల మున్సిపాలిటీతోపాటు మండలంలోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద, మసీదుల్లో ప్రార్థనలు చేశారు. ముస్లింలకు జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, రాష్ట్ర సంగీతనాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, కౌన్సిలర్ రమేశ్, విజయ్, సీఐ శుభాకాంక్షలు తెలిపారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, జూన్ 17 : బక్రీద్ పండుగను మండల కేంద్రంతోపాటు బోయిన్‌పల్లి, మసిగుండ్లపల్లి, వేముల, కొత్తపల్లి, రాణిపేట్ తదితర గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, జూన్ 17: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల సమీపంలోని ఈద్గాల వద్దకు ర్యాలీగా వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

కౌకుంట్ల, సీసీకుంట మండలాల్లో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 17: కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో ముస్లింలు సోమవారం బక్రీద్ నిర్వహించారు. కొత్త దుస్తులు ధరించి, ఈద్గా మైదానం వద్ద మతగురువులు ఖురాన్‌ను చదివి వినిపించారు. సేవాభావంతో ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కౌకుంట్లలో తాసీల్దార్ ఎల్లన్న, పోలీసు అధికారులు ఈద్గా మైదానం వద్ద ఏర్పాట్లు చేశారు.

నారాయణపేటలో..

నారాయణపేట, జూన్ 17 : బక్రీద్ వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బువ్వమ్మ దర్గా సమీపంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్‌సాగర్, చెన్నారెడ్డి, మల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శివకుమార్‌రెడ్డి, సరాఫ్ నాగరాజ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, జూన్ 17: పేట మండలంలోని కోటకొండ, జాజాపూర్, కొల్లంపల్లి, సింగారం, భీమండికానీ తదితర గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండుగ నిర్వహించారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జూన్ 17 : మండల వ్యాప్తంగా ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఒకరి కొకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జూన్ 17 : మండలకేంద్రంతోపాటు చిన్నపొర్ల, పగిడిమర్రి, పులిమామిడి, పెద్దపొర్ల గ్రామాల్లో మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, యజ్ఞేశ్వర్‌రెడ్డి, శివరామరాజు, గోపాల్‌రెడ్డి, గోవిందప్ప, శ్రీనివాసులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో..

మద్దూర్ (కొత్తపల్లి), జూన్ 17 : మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో బక్రీద్ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. మద్దూరులో ఆసనవాయితీ ప్రకారం కర్ణం రాఘవయ్య ఇంటి వద్ద బీడా ఇచ్చి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, జూన్ 17 : మండలంలో బక్రీద్‌ను పండుగను సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూన్ 17 : ధన్వాడలోని పాతపల్లి రోడ్డు సమీపంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు రహమాన్‌ఖాన్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు తాజొద్దీన్, డీలర్‌బాబా, రఫీయొద్దీన్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, జూన్ 17 : బక్రీద్ సందర్భంగా సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాలానగర్, నేర్కొళపల్లి, మోతీగణపూర్, పెద్దరేవల్లి, చిన్నరేవల్లి తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, జూన్ 17 : చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం గంజిలింగయ్య కన్వెన్షన్ సెంటర్‌లో ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఇంజినీరింగ్, లా కళాశాలలతోపాటు సాంకేతిక శిక్షణ ఇప్పించే కేంద్రాలు ఈ ప్రాంతానికి రానున్నట్లు తెలిపారు. పేదలకు అండగా నిలవాల్సిన అవసరమున్నదన్నారు. కార్యక్రమంలో ఎన్‌పీ వెంకటేశ్, లక్ష్మణ్‌యాదవ్, మైత్రి యాదయ్య, శ్రీనివాస్‌రాజు, శ్రీనివాసులు, మెట్టుకాడి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 17 : మహబూబ్‌నగర్ పట్టణంలోని దొడ్లలోనిపల్లి 17వ వార్డుకు చెందిన మైనార్టీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శ్మశానవాటికకు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే తన నిధుల నుంచి రూ.2లక్షల చెక్కును క్యాంప్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలకు అందజేశారు. కార్యక్రమంలో అశ్వక్, హాకీం, నాసర్, మౌలానా, బిలాల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

హన్వాడ, జూన్ 17 : విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంబులయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు సరైన విద్య అందడం లేదని, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనులు పూర్తి కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యాహక్కు చట్టంపై ఈనెల 19న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు గంగన్న, యాదయ్య, కృష్ణ, కిరణ్, వెంకటేశ్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన చేపట్టాలి

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 17 : బీసీ కులగణనను వెంటనే చేపట్టాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కుల గణన చేపట్టిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని చెప్పి ఓటరు జాబితా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. కులగణన నిలిపివేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు లక్ష్మీకాంత్, మహేందర్, బుగ్గన్న, డీకే నాయీ, సత్యం, శేఖర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

ధన్వాడ, జూన్ 17 : మండలంలోని మందిపల్లి పాతతండాలో హెచ్ఎంగా పనిచేస్తున్న నరేందర్ సోమవారం గ్రామంలో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. 250 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉధయబాను, ఎంపీటీసీ మాధవి, మాజీ సర్పంచ్ అరుణశ్రీ, పద్మశాలీసంఘం నాయకులు బాలరాజు, నర్సింహులు, పెంటప్ప, చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పవన్‌కుమార్ యాదవ్

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 17: కౌకుంట్లకు చెందిన రాచాల నాగరాజు కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. ఆర్థిక సమస్యలతో అతని కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉండటంతో, విషయం తెలిసిన కౌకుంట్లకు చెందిన కావలి పవన్‌కుమార్ యాదవ్ రూ.50వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

కొత్లాబాద్-పగిడ్యాల్ బస్సు పునరుద్ధరణ

పెద్దవార్వాల్‌లో బస్సుకు స్వాగతం పలుకుతున్న నాయకులు, ప్రజలు

గండీడ్, జూన్ 17 : పరిగి నుంచి కొత్లాబాద్-పగిడ్యాల్ బస్సును సోమవారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పరిగిలో పునఃప్రారంభం చేశారు. పగిడ్యాల్, పెద్దవార్వాల్, జిన్నారం, జక్లపల్లి, లింగాయిపల్లి, రంగారెడ్డిపల్లి, సల్కర్‌పేట్, బల్సుర్‌గొండ గ్రామాల ప్రజల విన్నపం మేరకు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి, బస్సు నడిపించేందుకు చర్యలు చేపట్టారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

బాలానగర్, జూన్ 17 : బాలానగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1989 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు అంతా కలుసుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అప్పటి విద్యార్థులు రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నరేందర్, కృష్ణయ్య, పరమేశ్, ఆంజనేయులు, రాజేందర్, నర్సింహులు, గౌస్‌మియా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

నవాబ్‌పేట, జూన్ 17 : మండలంలోని పోమాల పద్మనాభస్వామి ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారం పోమాల, కామారం, తిమ్మయ్యపల్లి భక్తులు ఆలయంలో పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌గౌడ్, నరేశ్, కుమార్, శ్రీనివాస్‌గౌడ్, రాములు, నర్సింహులు, రాఘవేందర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వీరవనితకు ఘన నివాళి

జడ్చర్ల టౌన్, జూన్ 17 : వీరవనిత ఝాన్సీలక్ష్మీబాయి వర్ధంతి సందర్భంగా సంస్కారభారతి ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలోని అనురాగిణి ఆశ్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, భువనేశ్వరి, గోనెల రాధాకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

‘డబుల్’ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 17 : పట్టణంలోని మౌలాలీగుట్ట వద్ద నిర్మించిన డబుల్‌బెడ్రూం కాలనీని సోమవారం కలెక్టర్ బి.విజయేందిర బోయి పరిశీలించారు. 672 డబుల్ బెడ్రూంల వివరాలను గృహ నిర్మాణ శాఖ ఈఈని అడిగి తెలుసున్నారు. జీ ప్లస్ టూలో 28 బ్లాక్‌లలో మొదటి దశలో 588, రెండోదశలో 84గా మొత్తం 672 డబుల్ బెడ్రూంలు నిర్మించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భాస్కర్ తెలిపారు. రూ.7కోట్ల 55లక్షల 27వేలతో మౌలిక వసతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.

డబుల్ బెడ్రూంలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం

★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 17: క్షణికావేశంలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం కౌకుంట్లలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన ఆనంద్‌కుమార్(27) అడ్డాకుల మండలంలోని పౌల్ట్రీ ఫ్యాక్టరీలో పని చేసేవాడు. ఆదివారం రాత్రి పని ముగించుకుని కౌకుంట్లకు వచ్చాడు. ఉదయం 8గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వాంతులు చేసుకుంటున్న అతన్ని చూసిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు తెలిపి, ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కారణాలు తెలియలేదు. అతనికి భార్య, ఏడాది కొడుకు ఉన్నారు.

శివాలయంలో చోరీకి యత్నం

మహ్మదాబాద్, జూన్ 17 : మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లి శివాలయంలో చోరీకి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వెంకట్‌రెడ్డిపల్లికి చెందిన అరవ వెంకటయ్య సోమవారం తెల్లవారుజామున స్థానిక శివాలయంలో చోరీకి యత్నిస్తుండగా, గ్రామస్తులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

విద్యుత్ వైర్లు, బోరు మోటరు చోరీ

మహ్మదాబాద్, జూన్ 17 : మండలంలోని గాధిర్యాల్ సమీపంలో గల మెగా పార్కులో దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ సమీపంలో ప్రభుత్వం మెగా పార్కును ఏర్పాటు చేసింది. పార్కులో 8 విద్యుత్ స్తంభాలతో కరెంటు కనెక్షన్ ఇచ్చారు. దీంతోపాటు మొక్కలకు నీరు పట్టడానికి బోరు మోటరు బిగించి పైపు ద్వారా చెట్లకు నీళ్లు అందిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లు, వాటికి సంబంధించిన వస్తువులు, బోరు మోటరు , నీళ్ల పైపు, కేబుల్ వైర్, స్టార్టర్‌ను ఎత్తుకెళ్లారు. సోమవారం అటుగా వెళ్లిన గ్రామస్తులు పార్కులో దొంగతనం జరిగినట్లు గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచారమిచ్చారు. ట్రాన్స్‌కో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అదృశ్యమైన వివాహిత మృతి

భూత్పూర్, జూన్17: భూత్పూర్‌లో కనిపించకుండా పోయిన వివాహిత శవమై కనిపించింది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం.. లక్ష్మి(36) శనివారం ఇంట్లో గొడవపడి కనిపించకుండా వెళ్లిపోయింది. భర్త, కుటుంబ సభ్యులు ఎంతవెతికినా ఆచూకీ లేకపోవడంతో ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆదివారం ఉదయం భూత్పూర్ సమీపంలోని వాగులో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందినట్లు తెలియడంతో ఎస్సై, మున్సిపాలిటీ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బంధువులకు ఫోన్ చేసి తెలిపారు. మృతి చెంది మూడు రోజులు అయినట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, కొడుకు ఉన్నారు.